ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ | సంపుటి: 19 సంచిక : 174 | ఆదివారం 01, మార్చి 2026 | పేజీలు: 06 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamabad-Adilabad -Vijayawada-Guntur-Vizag-Kurnool | www.prajaswaramdaily.com

# కాకినాడలో మహా విషాదం..!

## బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు



**21 మంది మృతి, పలువురికి తీవ్ర గాయాలు**
**పేలుడు ధాటికి పొలాల్లోకి ఎగిరిపడ్డ మృతదేహాలు**
**క్షణాల్లో నేలమట్టమైన చుట్టుపక్కల భవనాలు**
**ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి**
**క్షతగాత్రులకు వైద్య సాయంపై ఆదేశాలు**

హైదరాబాద్, (ప్రజాస్వరం): కాకినాడ జిల్లాలో శనివారం మధ్యాహ్నం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సామర్లకోట మండల పరిధిలో వేట్లపాలెం–జి.మేడపాడు గ్రామాల మధ్య గోదావరి కాలువ సమీపంలో ఉన్న సూర్యశ్రీ ఫైర్‌వర్క్స్ అనే బాణసంచా తయారీ కేంద్రంలో అకస్మాత్తుగా భారీ పేలుడు సంభవించింది. ఈ దుర్ఘటనలో అక్కడే పనిచేస్తున్న 21 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మరో 15 మందికి పైగా తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో ఒక్కసారిగా పెద్ద శబ్దంతో పేలుడు సంభవించినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. పేలుడు తీవ్రత ఎంత ఎక్కువగా ఉందంటే అక్కడ ఉన్న భవనాలు క్షణాల్లో నేలమట్టమయ్యాయి. మంటలు ఎగిసిపడి దట్టమైన పొగలు ఆకాశాన్ని కమ్మేశాయి. సమీప గ్రామాల ప్రజలు ఒక్కసారిగా భయంతో ఇళ్ల బయటకు పరుగులు తీశారు. పేలుడు ధాటికి అక్కడ పనిచేస్తున్న కార్మికుల మృతదేహాలు చెల్లాచెదురయ్యాయి. కొంతమంది శరీర భాగాలు సమీప పొలాల్లో పడిపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ దృశ్యాలు చూసిన గ్రామస్తులు షాక్‌కు గురయ్యారు. పేలుడు శబ్దం దాదాపు ఐదు కిలోమీటర్ల

..మిగతా 3లో

# వ్యక్తిగతంగా పరిశీలిస్తా..



**99 రోజుల కార్యాచరణపై సీఎం దిశానిర్దేశం**
**సచివాలయంతో ఉన్నతాధికారులతో కీలక సమీక్ష**
**కార్యక్రమాలు కాగితాలకే పరిమితం కావొద్దని సూచన**
**శారదాపీఠం భూములపై కీలక నిర్ణయం**
**జల మండలికి కేటాయించిన భూములు రద్దు**
**సౌదీ బస్సు ప్రమాద బాధితులకు సాయం**

హైదరాబాద్, (ప్రజాస్వరం): తెలంగాణ రాజకీయ, పరిపాలనా పరిణామాలు ఒకేరోజు పలు కీలక మలుపులు తీసుకున్నాయి. రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పలు అంశాలపై స్పష్టమైన నిర్ణయాలు తీసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. శారదాపీఠం భూముల వ్యవహారంపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కాకినాడ పేలుడు ఘటనపై

..మిగతా 2లో



# దేవుడి మాన్యాలపై ప్రభుత్వం కన్ను

**కేసీఆర్ ఆనవాళ్లు చెరపడం అంటే గుళ్లు, గోపురాలు కూల్చడమేనా?**
**శారదా పీఠం విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గడం శుభపరిణామం**
**ప్రజా ప్రయోజనాలకు వ్యతిరేకంగా చేపట్టే చర్యలపై పోరాడుతూనే ఉంటాం**

# ఇరాన్‌పై ఇజ్రాయెల్ భీకరదాడి

**ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో భారీ పేలుళ్లు**
**అనేక ప్రాంతాల్లో అలుముకున్న దట్టమైన పొగ**
**ఇరాన్ నుంచి ప్రతిదాడులు జరిగే అవకాశం**
**ఇజ్రాయెల్ లో హై అలర్ట్.. స్కూళ్లు, దుకాణాలు బంద్**
**ఈ దాడుల వెనుక అమెరికా ఉందా?**



03

# మౌలిక వసతులే అభివృద్ధికి పునాది

**రాష్ట్రంలో ప్రత్యేక ప్రణాళికలతో అమలు**
**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హామీ**
**బిల్డర్స్ అసోసియేషన్ మీటింగ్‌లో పాల్గొన్న మంత్రి**
**అభివృద్ధిలో నిర్మాణ రంగం కీలక పాత్రపై ప్రశంసలు**
**రాష్ట్ర వ్యాప్తంగా లక్ష కోట్ల విలువైన పనులు**
**ప్రతి జిల్లాలో పనుల ఫలితం కనిపించేలా చర్యలు**



హైదరాబాద్, (ప్రజాస్వరం): బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ మేనేజింగ్ కమిటీ, జనరల్ కౌన్సిల్ మీటింగ్ 2025-26 కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి

# ఫ్లై ఓవర్ల పనులు ప్రారంభం

**కేబీఆర్ పార్క్ చుట్టూ ఏడు ఫ్లై ఓవర్లు**
**మరో ఏడు అండర్ పాస్‌ల నిర్మాణం**
**రూ.1000 కోట్ల వ్యయంతో పనులు**
**రెండు దశల్లో పూర్తి నిర్మాణాలు**
**నగరంలో ట్రాఫిక్ సమస్యలకు చెక్**

హైదరాబాద్, (ప్రజాస్వరం): హైదరాబాద్ మహా నగరంలోని కాసు బ్రహ్మానంద రెడ్డి నేషనల్ పార్క్ (కేబీఆర్ పార్క్) పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు

..మిగతా 3లో





# హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ షురూ

**మహిళల ఆరోగ్యరక్షణకు కేంద్రం ముందడుగు**
**గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ను అరికట్టడమే లక్ష్యం**
**ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల ద్వారా ఉచితంగా వాక్సినేషన్**
**టైప్ 16, 18, 6, 11 రకాల నుంచి రక్షణ**
**దేశవ్యాప్తంగా అమలవుతున్న కార్యక్రమం**
**చిన్న వయసులోనే ఇమ్యూనిటీ పెంపు**

02

# కమిషన్ రిపోర్టును మూసీలో వేయండి

**అర్బన్ నక్సల్స్ ఆధ్వర్యంలో వేసిన కమిషన్‌కు విలువ ఏముంది?**
**చాక్ పీసులకు పైసలు లేని స్కూళ్లకు పరిష్కార మార్గమేది?**
**ఉపాధ్యాయులను అవమానించిన విద్యా కమిషన్**
**కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం**



02

# కమిషన్ రిపోర్టును మూసీలో వేయండి



- అర్బన్ నక్సల్స్ ఆధ్వర్యంలో వేసిన కమిషన్‌కు విలువ ఏముంది?
- చాక్ పీసులకు పైసలు లేని స్కూళ్లకు పరిష్కార మార్గమేది?
- ఉపాధ్యాయులను అవమానించిన విద్యా కమిషన్
- కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం

హైదరాబాద్, (ప్రజాస్వరం):

విద్యా రంగ అభివృద్ధి కోసం అవసరమైన సిఫార్సులు చేయకుండా ఉపాధ్యాయుల జీతాలు తగ్గించాలంటూ విద్యా కమిషన్ నివేదిక ఇవ్వడం సిగ్గు చేటని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. విద్యా కమిషన్ రిపోర్ట్ ఇచ్చిన వ్యక్తులకే నైతికత లేదని, ఎవరినీ సంప్రదించకుండా ఏకపక్షంగా ఏసీ గదుల్లో కూర్చుని రూపొందించిన నివేదిక అని మండిపడ్డారు. అలాంటి రిపోర్టును చెత్తబుట్టలో వేయాలని, ఒక రకంగా చెత్తబుట్ట కూడా అవమానకరంగా భావించే నివేదిక అని, తీసుకెళ్లి మూసీలో విసిరేయండంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో బండి సంజయ్ మాట్లాడారు. ఉపాధ్యాయుల మనోభావాలను దెబ్బతీసి అవమానించేలా నివేదిక ఇచ్చారని అన్నారు. ఉత్తీర్ణత మార్కులను 35 నుంచి 45కు పెంచాలని చేసిన సిఫార్సులను అమలు చేస్తే పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయా విద్యార్థులంతా ఇకపై స్కూల్ స్థాయిలోనే ఫెయిలై ఉన్నత విద్యకు దూరమవుతారని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఆకునూరి మురళి అర్బన్ నక్సల్**

తెలంగాణలో విద్యా వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిందని, గత ప్రభుత్వంలోనూ స్కావెంజర్లు లేరని, పేద విద్యార్థుల ఆశలు కలగానే మిగిలిపోతున్నాయని బండి సంజయ్ అన్నారు. విద్యా శాఖకు మంత్రి లేరనే విషయాన్ని కూడా గుర్తించని కమిషన్ ఎందుకని ప్రశ్నించారు. ప్రస్తుతం స్కూళ్లు ఉన్న చోట టీచర్లు లేరని, టీచర్లు ఉన్న చోట విద్యార్థులు లేరని, అందరూ ఉన్న చోట కనీస సదుపాయాలు లేవని, అందుకే డ్రాపౌట్స్ సంఖ్య పెరుగుతున్నదని చెప్పారు. విద్యా రంగం సమస్యలతో సతమతమవుతుంటే మెరుగు పర్చాలనే సోయి లేకుండా విద్యా కమిషన్ పూర్తి భిన్నంగా నివేదిక ఇవ్వడం ఆశ్చర్యం కలిగిస్తున్నదని చురకలంటించారు. ప్రపంచంలో ఆదర్శవంతమైన విద్యను అందిస్తున్న దేశం ఫిన్‌ల్యాండ్ అని, ఆ దేశంలో ఉపాధ్యాయులకు, ప్రొఫెసర్లకు మాత్రమే అత్యధిక జీతాలు అందిస్తున్నారని గుర్తు చేశారు. కానీ ఇక్కడ మాత్రం అందుకు భిన్నంగా ఉపాధ్యాయుల జీతాలను తగ్గించాలని చెప్పడమేంటని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే వాళ్లంతా పేద పిల్లలేనని, 35 మార్కులొస్తే పాసయ్యే అవకాశముందని, కానీ ఆకునూరి మురళి కమిషన్ మాత్రం 45 మార్కులకు పెంచాలని సిఫార్సు చేయడం దుర్మార్గమైనదిగా పేర్కొన్నారు. ఆకునూరి మురళిది అర్బన్ నక్సల్ భావజాలమని, ఆయన ఆధ్వర్యంలో కమిషన్ వేయడాన్ని బండి సంజయ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. నివేదిక తెప్పించుకుని ప్రభుత్వం ఏం సాధించిందని ప్రశ్నించారు.

**అక్రమ వలసలపై వినతి**

రంగారెడ్డి జిల్లాలో బంగ్లాదేశ్, రోహింగ్యా ముస్లిం అక్రమ వలసదారులను గుర్తించి వారిని ఆయా దేశాలకు పంపేందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఆయా రోహింగ్యాలు, వలసదారులంతా దేశ రక్షణ సంస్థలున్న పరిసరాల్లో నివాసం ఉంటున్నాయని, దీనివల్ల దేశ భద్రతకు పెను ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు భాగ్యనగర్ ఉత్సవ సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాఘవ రెడ్డి, రావినూతల శశిధర్ సహా పలువురు నేతలు కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.

# హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ షురూ

హైదరాబాద్, (ప్రజాస్వరం):



దేశవ్యాప్తంగా మహిళల ఆరోగ్య రక్షణకు కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభిస్తూ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణపై ప్రత్యేక దృష్టి సారించింది. శనివారం రాజస్థాన్‌లోని అజ్మేర్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ జాతీయ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళల్లో అధికంగా కనిపిస్తున్న గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌తో పాటు హెచ్‌పీవీ వైరస్ వల్ల కలిగే మరికొన్ని క్యాన్సర్లను ముందుగానే అరికట్టడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం వెల్లడించింది.

ఈ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా 14 సంవత్సరాల బాలికలకు 'గార్డాసిల్' అనే హెచ్‌పీవీ టీకాను ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల ద్వారా ఉచితంగా అందిస్తున్నారు. ఈ వ్యాక్సిన్ హెచ్‌పీవీ వైరస్‌లో ప్రమాదకరంగా భావించే టైప్ 16, 18తో పాటు టైప్ 6, 11 రకాల నుంచి రక్షణ కల్పిస్తుందని కేంద్ర ఆరోగ్యశాఖ తెలిపింది. ముఖ్యంగా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ కేసుల్లో అధిక శాతం ఈ వైరస్ కారణంగానే సంభవిస్తున్నందున ముందస్తు రక్షణ చర్యగా టీకా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ చేసిన సిఫార్సుల మేరకు గర్భాశయ క్యాన్సర్ నిర్మూలనకు ప్రపంచవ్యాప్తంగా అమలు చేస్తున్న వ్యూహంలో భాగంగానే భారత్ కూడా హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రతి సంవత్సరం సుమారు 1.15 కోట్ల డోసులను పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు అన్ని ప్రభుత్వ వైద్యసంస్థల్లో ఈ టీకాను అందుబాటులో ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

హెచ్‌పీవీ వ్యాక్సిన్ మొదటగా 2006లో అందుబాటులోకి వచ్చింది. అప్పటి నుంచి ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకు సుమారు 50 కోట్లకు పైగా డోసులు పంపిణీ చేసినట్లు అంతర్జాతీయ ఆరోగ్య సంస్థలు పేర్కొంటున్నాయి. ఈ టీకా అమలు చేసిన పలు దేశాల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ కేసులు గణనీయంగా తగ్గినట్లు అధ్యయనాలు సూచిస్తున్నాయి. ప్రస్తుతం ప్రపంచంలోని 160కు పైగా దేశాల్లో హెచ్‌పీవీ టీకా కార్యక్రమం కొనసాగుతుండగా, వాటిలో సుమారు 90 దేశాలు సింగిల్ డోస్ విధానాన్ని అమలు చేస్తున్నాయి.

భారత్‌లో క్యాన్సర్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమం ప్రాధాన్యత సంతరించుకుంది. క్యాన్సర్ బాధితుల సంఖ్య పరంగా చైనా, అమెరికా తర్వాత భారత్ మూడో స్థానంలో ఉన్నట్లు అంచనా. 2040 నాటికి దేశంలో ప్రతి ఏడాది కొత్తగా నమోదయ్యే క్యాన్సర్ కేసులు 20 లక్షలకు చేరే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఏటా సుమారు 2 కోట్ల మంది క్యాన్సర్ బారిన పడుతుండగా, వీరిలో దాదాపు 15 లక్షల మంది భారతీయులే ఉన్నారని ప్రభుత్వ గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

మహిళల్లో నివారించదగిన క్యాన్సర్లను తగ్గించడం, చిన్న వయస్సులోనే రోగ నిరోధక శక్తిని పెంచడం, భవిష్యత్తులో క్యాన్సర్ భారాన్ని తగ్గించడం లక్ష్యంగా ఈ జాతీయ హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందని ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు.

# వ్యక్తిగతంగా పరిశీలిస్తా..

మొదటిపేజీ తరువాయి

సీఎం స్పందించారు. సౌదీ ప్రమాద బాధితులకు సాయం అందించారు. సీఎం రేవంత్ రెడ్డి శనివారం నాంపల్లి కోర్టుకు కూడా హాజరయ్యారు.

**99 రోజుల కార్యాచరణపై సమీక్ష**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ప్రభుత్వ 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు స్థితిపై విపులంగా సమీక్షించారు. ప్రతి శాఖ తన పనితీరుపై పూర్తి నివేదిక సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. ప్రకటించిన కార్యక్రమాలు కాగితాలకే పరిమితం కాకుండా నేలమీద ఫలితాలు కనపడాలని స్పష్టం చేశారు. సమావేశంలో ముఖ్యంగా కోకాపేటలోని శారదాపీఠం భూముల అంశంపై సీఎం ఆరా తీశారు. ఆ భూముల కేటాయింపులపై సరైన సమాచారం అందించలేదని అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆ భూములను శారదాపీఠానికే కేటాయించేలా నిర్ణయం తీసుకున్నారు. ఇంతకుముందు జలమండలికి చేసిన కేటాయింపులను రద్దు చేశారు. సంబంధిత వివరాలపై మంత్రి శ్రీధర్ బాబుతో సమావేశమై పూర్తి వివరాలు ఇవ్వాలని పీఠం ప్రతినిధులకు సూచించారు.

**భూముల కేటాయింపుపై నేపథ్యం**

తెలంగాణ ఏర్పాటైన తర్వాత 2019లో అప్పటి ప్రభుత్వం హైదరాబాద్ పరిధిలో విశాఖ శ్రీశారదా పీఠానికి సుమారు రెండున్నర ఎకరాల భూమిని కేటాయించింది. ఆ సమయంలో విలువైన ప్రభుత్వ భూమిని తక్కువ ధరకు కేటాయించడంపై రాజకీయంగా చర్చలు జరిగాయి. ఆ భూమిని ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల కోసం వినియోగిస్తామని పీఠం పేర్కొంది. తాజా పరిణామాలతో ఆ అంశం మళ్లీ ప్రాధాన్యం సంతరించుకుంది.

**కాకినాడ పేలుడు ఘటనపై స్పందన**

ఇదిలా ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ జిల్లా వేట్లపాలెంలో బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడు ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో 21 మంది కార్మికులు మృతి చెందినట్లు సమాచారం అందిందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు అవసరమని అభిప్రాయపడ్డారు.

**సౌదీ బస్సు ప్రమాద బాధితులకు ఎక్స్‌గ్రేషియా**

గత ఏడాది నవంబర్ 17న సౌదీ అరేబియాలోని మదీనా సమీపంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో మరణించిన హైదరాబాద్‌కు చెందిన 44 మంది కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించింది. సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం స్వయంగా ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెక్కులు అందజేశారు. ప్రమాదంలో గాయపడిన ఒక బాధితుడికి రూ. 3 లక్షల సాయం ప్రకటించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, సాధారణంగా విదేశాల్లో జరిగే ప్రమాదాలకు రాష్ట్ర ప్రభుత్వాలు పరిహారం ఇవ్వవని గుర్తుచేశారు. అయితే ఈ ఘటన తీవ్ర విషాదకరమని, బాధిత కుటుంబాల పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని కేబినెట్ ప్రత్యేకంగా నిర్ణయం తీసుకుందని తెలిపారు. ప్రభుత్వం ప్రజల కష్టసుఖాల్లో తోడుంటుందని భరోసా ఇచ్చారు. ప్రమాదం జరిగిన వెంటనే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి సహాయక చర్యలు చేపట్టామని,



మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ను మదీనాకు పంపినట్లు సీఎం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

**నాంపల్లి కోర్టుకు హాజరైన సీఎం**

శనివారం సీఎం రేవంత్ రెడ్డి నాంపల్లిలోని ప్రజా ప్రతినిధుల ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. గతంలో నమోదైన రెండు వేర్వేరు కేసుల విచారణ నేపథ్యంలో ఆయన వ్యక్తిగతంగా కోర్టుకు హాజరై న్యాయ ప్రక్రియలో పాల్గొన్నారు. మొదటి కేసు 2021లో కోవిడ్ నిబంధనలు అమల్లో ఉన్న సమయంలో జరిగిన పబ్లిక్ మీటింగ్‌కు సంబంధించినది. ప్రభుత్వం విధించిన పరిమితులను ఉల్లంఘించి సభలో పాల్గొన్నారన్న ఆరోపణలపై కేసు నమోదైంది. రెండో కేసు 2019 హుజూర్‌నగర్ ఉపఎన్నికల సమయంలో ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు సంబంధించినది. అనుమతుల పరిమితులను అతిక్రమించి ర్యాలీ నిర్వహించారన్న ఆరోపణలపై అప్పట్లో కేసు నమోదు చేశారు. ఆ కేసుల విచారణ ప్రస్తుతం కొనసాగుతోంది. న్యాయస్థానం ఆదేశాల మేరకు కోర్టుకు హాజరైనట్లు సమాచారం. చట్ట ప్రక్రియకు గౌరవం ఇస్తూ న్యాయస్థానానికి హాజరైనట్లు ఆయన వర్గాలు తెలిపాయి.

**పరిపాలన, బాధ్యతలపై స్పష్టమైన సంకేతం**

సచివాలయ సమీక్షల నుంచి కోర్టు హాజరు వరకు జరిగిన పరిణామాలు ప్రభుత్వం పరిపాలనపై దృష్టి కేంద్రీకరించిందనే సంకేతాలు ఇస్తున్నాయి. 99 రోజుల కార్యాచరణ అమలు, వివాదాస్పద భూముల అంశంపై నిర్ణయం, బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం ఈ నిర్ణయాలు ప్రజలకు అండగా నిలవాలనే ప్రభుత్వ ఉద్దేశాన్ని సూచిస్తున్నాయి. మొత్తానికి, ఒకేరోజు పలు కీలక అంశాలపై తీసుకున్న నిర్ణయాలతో తెలంగాణ రాజకీయ వాతావరణం చురుగ్గా మారింది. అభివృద్ధి, పరిపాలన, సామాజిక బాధ్యత అంశాల్లో ప్రభుత్వం స్పష్టమైన వైఖరిని ప్రదర్శించిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# మౌలిక వసతులే అభివృద్ధికి పునాది

మొదటిపేజీ తరువాయి



కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నిర్మాణ రంగానికి చెందిన ప్రముఖులు, కాంట్రాక్టర్లు, ఇంజనీర్లు, పరిశ్రమ ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో నిర్మాణ రంగం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించినా, వాటిని కార్యరూపం దాల్చేది నిర్మాణ రంగమేనని ఆయన పేర్కొన్నారు. "ప్రభుత్వం బడ్జెట్ కేటాయిస్తుంది. ప్రాజెక్టులు ప్రకటిస్తుంది. కానీ వాటికి జీవం పోసేది మీరు చేసే పనులే. మీరు వేసే రోడ్లు ప్రజల ప్రయాణాన్ని సులభతరం చేస్తాయి. మీరు కట్టే వంతెనలు దూరాలను తగ్గిస్తాయి. మీరు నిర్మించే భవనాలు సేవల కేంద్రాలుగా మారతాయి. అందుకే నిర్మాణ రంగం అంటే కేవలం కాంట్రాక్టులు కాదు, అది రాష్ట్ర నిర్మాణం" అని ఆయన అన్నారు.

రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం వేగవంతమైన అభివృద్ధి లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు. విజన్ 2047 లక్ష్యంగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు కృషి జరుగుతోందని తెలిపారు. మౌలిక వసతులు బలంగా ఉంటేనే పెట్టుబడులు వస్తాయని మంత్రి పేర్కొన్నారు. రోడ్లు సరిగా లేకపోతే పరిశ్రమలు రాకపోవచ్చని, కనెక్టివిటీ బాగుంటేనే కొత్త అవకాశాలు సృష్టించవచ్చని చెప్పారు. అందుకే రోడ్లు, భవనాల నిర్మాణంలో నాణ్యతకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తున్నామని వివరించారు. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.

ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు ఒక లక్ష కోట్ల రూపాయల విలువైన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని మంత్రి వెల్లడించారు. హైబ్రిడ్ అన్యుటీ మోడల్ (హ్యామ్) ద్వారా చేపడుతున్న రహదారి ప్రాజెక్టులు, రీజినల్ రింగ్ రోడ్, జాతీయ రహదారుల విస్తరణ, రాష్ట్ర రహదారుల అభివృద్ధి, ఫ్లైఓవర్లు, రైల్వే ఓవర్ బ్రిడ్జిలు వంటి అనేక పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. ప్రతి జిల్లాలోనూ అభివృద్ధి పనులు కనిపించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రత్యేకంగా రీజినల్ రింగ్ రోడ్ ప్రాజెక్ట్ తెలంగాణ భవిష్యత్తును మార్చే ప్రాజెక్ట్ అని మంత్రి అభివర్ణించారు. ఇది హైదరాబాద్ నగరంపై ఉన్న ట్రాఫిక్ భారాన్ని తగ్గించడమే కాకుండా చుట్టుపక్కల జిల్లాల్లో కొత్త అభివృద్ధి అవకాశాలను సృష్టిస్తుందని అన్నారు. ఈ ప్రాజెక్ట్ అమలుతో కొత్త పరిశ్రమలు, లాజిస్టిక్స్ హబ్‌లు, వాణిజ్య కేంద్రాలు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. ఇది ఆర్థిక కారిడార్ల అభివృద్ధికి దారి తీస్తుందని పేర్కొన్నారు.

నిర్మాణ రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటిదని మంత్రి అన్నారు. వేలాది మంది కార్మికులకు ఉపాధి కల్పించడంలో ఈ రంగం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రభుత్వం మరియు నిర్మాణ రంగం పరస్పర సహకారంతో పనిచేస్తే అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రభుత్వంతో భాగస్వామ్యంగా ముందుకు సాగాలని బిల్డర్లకు పిలుపునిచ్చారు. నిర్మాణాల్లో ఆధునిక సాంకేతికత వినియోగం పెంచాలని మంత్రి సూచించారు. సమయపాలన, నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ప్రజల పన్నుల డబ్బుతో చేపడుతున్న ప్రాజెక్టులు కావడంతో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని చెప్పారు. పనులు ఆలస్యం కాకుండా ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.

రాష్ట్రంలో పెరుగుతున్న పట్టణీకరణను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను రూపొందించాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. రాబోయే దశాబ్దాలను దృష్టిలో పెట్టుకుని రోడ్లు, వంతెనలు, భవనాలు నిర్మించాలని తెలిపారు. కేవలం ప్రస్తుత అవసరాలకే పరిమితం కాకుండా భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా ప్రాజెక్టులను అమలు చేయాలని సూచించారు. సమావేశంలో పలువురు బిల్డర్లు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అనుమతుల ప్రక్రియలను సరళీకృతం చేయాలని, చెల్లింపులు సమయానికి జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు.

సమావేశం ముగింపులో నిర్మాణ రంగానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. రాబోయే కాలంలో చేపట్టనున్న ప్రాజెక్టులపై అవగాహన కల్పించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి మరోసారి స్పష్టం చేశారు. ఈ సమావేశం నిర్మాణ రంగం మరియు ప్రభుత్వ మధ్య సమన్వయాన్ని మరింత బలపరిచే వేదికగా నిలిచింది. మౌలిక వసతుల అభివృద్ధిని కేంద్ర బిందువుగా చేసుకుని తెలంగాణను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని ప్రభుత్వం సంకల్పించిందని మంత్రి స్పష్టంగా తెలియజేశారు.

# దేవుడి మాన్యాలపై ప్రభుత్వం కన్ను

- కేసీఆర్ ఆనవాళ్లు చెరపడం అంటే గుళ్లు, గోపురాలు కూల్చడమేనా?
- శారదా పీఠం విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గడం శుభపరిణామం
- ప్రజా ప్రయోజనాలకు వ్యతిరేకంగా చేపట్టే చర్యలపై పోరాడుతూనే ఉంటాం
- మాజీ మంత్రి హరీశ్ రావు

హైదరాబాద్, (ప్రజాస్వరం):

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లతో పాటు దేవాలయాలు, మఠాలను సైతం కూల్చేందుకు కుట్రలు చేస్తున్నదని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. కోకాపేట్ నియోపోలిస్‌లోని విశాఖ శారద పీఠం, రాజశ్యామల అమ్మవారి ఆలయాన్ని శనివారం సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్లు కాంగ్రెస్ పాలన తయారైందని అన్నారు. అడ్డగోలు వ్యవహారాలకు, అక్రమాలకు పాల్పడుతున్న ప్రభుత్వం ఇప్పుడు ఏకంగా దేవాలయాలు, మఠాలను కూడా కూల్చే స్థాయికి దిగజారిందని ఆరోపించారు. 2019లో కేసీఆర్ ప్రభుత్వంలో కోకాపేట సర్వే నెంబర్ 240లో విశాఖ శారద పీఠానికి చట్టబద్ధంగా క్యాబినెట్ ఆమోదంతో 2 ఎకరాల స్థలాన్ని కేటాయించామన్నారు. పీఠం నిర్వాహకులు ప్రభుత్వానికి కోటి 5 లక్షలు చెల్లించి రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నారని తెలిపారు. హెచ్ఎండీఏకు రూ.23 లక్షలు చెల్లించి అనుమతులు, విద్యుత్ కనెక్షన్ అన్నీ తీసుకున్నారన్నారు. ఇక్కడ అద్భుతమైన శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారి దేవాలయం, గోశాల, నిత్య అన్నదాన సత్రం, వేద పాఠశాల నిర్మించారని చెప్పారు. హైకోర్టు న్యాయమూర్తులు, అధికారుల సమక్షంలో పెద్ద స్వామీజీ చేతుల మీదుగా ప్రతిష్ఠ కార్యక్రమం జరిగిందని, అప్పటి నుంచి ఇక్కడ నిత్య పూజలు జరుగుతున్నాయని హరీశ్ రావు వివరించారు. వాటర్ వర్క్స్ హెచ్ఎండబ్ల్యూ ఎస్ఎస్‌బీ కోసం ఈ స్థలం తీసుకుంటున్నామని ప్రభుత్వం చెబుతున్నదని, ఆలయానికి అవతలే సర్వే నెంబర్ 239, 240లలో 17 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉందని తెలిపారు. అలా కాకుండా శారదా పీఠం జోలికి వస్తే ఊరుకోమని హెచ్చరించారు. భక్తుల మనోభావాలను దెబ్బతీయడమే ధర్మమా అని ప్రశ్నించారు. ఉదయం తాను ఇక్కడికి వస్తున్నానని తెలియగానే పోలీసులు, ఆర్ఐ, తహసీల్దార్ అందరూ పారిపోయారని అన్నారు. దొంగల్లా దాక్కోవాల్సిన అవసరం పోలీసులకు ఏమొచ్చిందని అడిగారు. ఉదయం స్వాములు పూజలు చేస్తుంటే పోలీసులు అడ్డుకున్నారని, దేవాలయంలో ఏళ్ల తరబడి జరుగుతున్న పూజలను ఆపే హక్కు, ధైర్యం ఎవరిచ్చారని ప్రశ్నించారు.

**రద్దు నిర్ణయం మంచిది**

మరోవైపు, శారదా పీఠం భూముల విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నాక హరీశ్ రావు స్పందించారు. ఆ భూములను పీఠానికే కొనసాగించాలని ఆదేశాలు ఇవ్వడం శుభ పరిణామమని, కోకాపేటలో శారదా పీఠం భూములను జలమండలికి కేటాయించిన నిర్ణయాన్ని రద్దు చేయడం రాజశ్యామలా దేవి అమ్మవారి కృపతో జరిగిన ధర్మ విజయంగా పేర్కొన్నారు. ఇది భక్తుల విజయం అన్నారు. ఎలాంటి స్పష్టమైన ప్రజా ప్రయోజన ప్రతిపాదిక లేకుండా, పర్యావరణ నియమ నిబంధనలకు విరుద్ధంగా, ప్రభుత్వ ఖజానాకు తూట్లు పొడుస్తూ, నామినేషన్ పద్ధతిలో హెచ్ఎండిఏ ద్వారా కేటాయించిన 17 ఎకరాల భూమి సంగతి ఏమిటని ప్రశ్నించారు. ఆ భూమిలో కొనసాగుతున్న క్రషర్ యూనిట్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రయోజనాలకు వ్యతిరేకంగా తీసుకునే ప్రభుత్వం చర్యలపై బీఆర్ఎస్ గట్టిగా పోరాటం కొనసాగిస్తూనే ఉంటుందని హరీశ్ రావు స్పష్టం చేశారు.



## కాకినాడలో మహా విషాదం..!



మొదటిపేజీ తరువాయి



దూరం వరకు వినిపించినట్లు సమాచారం. సమీప గ్రామంలోని ఓ ప్రైవేట్ పాఠశాల భవనం స్లాబ్‌కు కూడా పగుళ్లు వచ్చినట్లు తెలిసింది.సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది రెండు ఫైర్ ఇంజిన్లతో ఘటనాస్థలికి చేరుకున్నారు. గంటలపాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. పోలీసులు ప్రాంతాన్ని చుట్టుముట్టి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని అంబులెన్సుల ద్వారా సమీప ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించారు. కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

ఈ ఘటనపై జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. అధికారులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదానికి గల కారణాలపై ప్రాథమికంగా పరిశీలన చేపట్టారు. బాణసంచా తయారీ సమయంలో భద్రతా నిబంధనలు పాటించకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. పేలుడు సంభవించిన గోదాములో భారీగా పేలుడు పదార్థాలు నిల్వ ఉంచినట్లు సమాచారం.ఈ ఘటనపై మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం తనను కలచివేసిందని, మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలా సహాయం అందిస్తామని చెప్పారు.

ఇక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు. ప్రస్తుతం ఆయన విజయనగరం జిల్లాలో పర్యటనలో ఉన్న సమయంలో ఈ విషాద వార్త అందింది. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సహాయక చర్యలు వేగంగా కొనసాగించాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితను తక్షణమే ఘటనాస్థలికి వెళ్లి పరిస్థితులను స్వయంగా పర్యవేక్షించాలని సీఎం ఆదేశించారు. బాధితులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని నిశితంగా గమనించాలని వైద్య అధికారులకు చెప్పారు.

మృతుల్లో ఇప్పటివరకు 11 మందిని అధికారులు గుర్తించారు. అడబాల శ్రీను, మందపల్లి చిన్ని, కడింపల్లి కృపమ్మ, సాధనాల సత్యవేణి, కడింపల్లి ధనరాజు, నిమ్మాడ కరుణ, వట్లూరి రవి, గొడతా నాని, గంపల మంగ, గొడతా రాము, గొడతా మహేశ్ పేర్లు వెల్లడయ్యాయి. మరికొందరి గుర్తింపునకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. మృతదేహాలను పోస్టుమార్టం కోసం తరలించారు.ఈ బాణసంచా కేంద్ర యజమాని అడబాల వీరబాబు తండ్రి శ్రీను కూడా ఈ ప్రమాదంలో మృతి చెందినట్లు సమాచారం. ఈ విషయం తెలిసి కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. గ్రామంలో విషాద ఛాయలు కమ్ముకున్నాయి. బాధిత కుటుంబాల ఇళ్ల వద్ద శోకసంద్రం కనిపిస్తోంది.

స్థానికులు ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నా సరైన పర్యవేక్షణ లేకపోవడమే కారణమని అంటున్నారు. బాణసంచా తయారీ కేంద్రాల్లో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదానికి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పేలుడు ఎలా జరిగింది? భద్రతా చర్యలు పాటించారా లేదా? అనుమతులు సక్రమంగా ఉన్నాయా? అనే అంశాలపై విచారణ కొనసాగుతోంది. పేలుడు జరిగిన సమయంలో గోదాములో ఎంతమంది పనిచేస్తున్నారు? పేలుడు పదార్థాలు ఎంతమేర నిల్వ ఉంచారు? వంటి వివరాలను సేకరిస్తున్నారు.

ఈ ప్రమాదం మరోసారి బాణసంచా పరిశ్రమల్లో భద్రతా లోపాలపై ప్రశ్నలు లేవనెత్తింది. కార్మికుల ప్రాణాలకు విలువ ఇవ్వకుండా లాభాల కోసమే నిబంధనలు ఉల్లంఘిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కార్మికుల భద్రత కోసం కఠిన నియమాలు అమలు చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.ఒక్కసారిగా సంభవించిన ఈ విస్ఫోటనం పలు కుటుంబాలను దుఃఖసాగరంలో ముంచింది. రోజువారీ కూలీ పనికి వెళ్లిన వారు ఇకపై తిరిగి రారని తెలిసి వారి కుటుంబాలు విలపిస్తున్నాయి. ప్రభుత్వం ప్రకటించే సహాయం ఎంతైనా, కోల్పోయిన ప్రాణాలను తిరిగి తీసుకురాలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా సంతాపం వ్యక్తమవుతోంది. బాధిత కుటుంబాలకు త్వరిత గతిన ఆర్థిక సాయం అందించాలని ప్రజలు కోరుతున్నారు. ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం పై ఒత్తిడి పెరుగుతోంది. సామర్లకోట సమీపంలో జరిగిన ఈ భారీ పేలుడు ఘటన జిల్లాను కుదిపేసింది. నిర్లక్ష్యం, భద్రతా లోపాలు కలిసొచ్చినప్పుడు ఎంతటి విషాదం సంభవిస్తుందో ఈ ఘటన మరోసారి గుర్తు చేసింది. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు నివారించేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటారా అన్నది ఇప్పుడు అందరి దృష్టిలో ఉంది.

# ఇరాన్‌పై ఇజ్రాయెల్ భీకరదాడి

- **ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో భారీ పేలుళ్లు**
- **అనేక ప్రాంతాల్లో అలుముకున్న దట్టమైన పొగ**
- **- ఇరాన్ నుంచి ప్రతిదాడులు జరిగే అవకాశం**
- **ఇజ్రాయెల్ లో హై అలర్ట్.. స్కూళ్లు, దుకాణాలు బంద్**
- **ఈ దాడుల వెనుక అమెరికా ఉందా?**

**టెహ్రాన్ (ప్రజాస్వరం)::**

అణు ఒప్పందంపై అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో మధ్య ప్రాచ్యంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ క్షిపణి దాడులకు దిగడంతో ప్రాంతీయ పరిస్థితులు ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారాయి. ఇరాన్ రాజధాని టెహ్రాన్ సహా పలు ప్రాంతాల్లో భారీ పేలుళ్లు సంభవించినట్లు అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. పేలుళ్ల అనంతరం నగరంలోని అనేక ప్రాంతాల్లో దట్టమైన పొగ వ్యాపించగా, ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి.

క్షిపణి దాడులు.. ఇజ్రాయెల్ అధికారిక ప్రకటన

దాడులకు తామే బాధ్యులమని ఇజ్రాయెల్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. శత్రు దేశం నుంచి పొంచి ఉన్న భద్రతా ముప్పును ముందుగానే నిర్వీర్యం చేయడానికి ఈ చర్యలు చేపట్టినట్లు ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి ఇజ్రాయెల్ కట్జ్ ఒక ప్రకటనలో తెలిపారు. దేశ భద్రతే ప్రధాన లక్ష్యమని, అవసరమైతే మరిన్ని చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన హెచ్చరించారు.

దేశవ్యాప్తంగా అప్రమత్తత - ఎమర్జెన్సీ ప్రకటన

దాడుల అనంతరం ఇజ్రాయెల్ సైన్యం దేశ ప్రజలను అప్రమత్తం చేసింది. ప్రతిదాడుల అవకాశాలను దృష్టిలో ఉంచుకుని దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) ప్రకటించారు. ప్రధాన నగరం టెల్‌అవీవ్తో పాటు పలు ప్రాంతాల్లో ఎయిర్ రైడ్ సైరన్లు మోగించగా, ప్రజలను భద్రతా ఆశ్రయ కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. భద్రతా కారణాల దృష్ట్యా స్కూళ్లు, కార్యాలయాలను తాత్కాలికంగా మూసివేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

అమెరికా పాత్రపై అంతర్జాతీయ చర్చ

ఈ దాడుల్లో అమెరికా సంయుక్త రాష్ట్రాలు పరోక్ష సహకారం ఉన్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. అమెరికా మద్దతుతోనే ఇజ్రాయెల్ ఈ ఆపరేషన్‌ను చేపట్టిందన్న వార్తలు వెలువడుతున్నప్పటికీ, అధికారికంగా స్పష్టమైన ధృవీకరణ మాత్రం వెలువడలేదు. అణు ఒప్పందంపై ఇప్పటికే అమెరికా-ఇరాన్ మధ్య తీవ్ర విభేదాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ పరిణామం మరింత ఉద్రిక్తతలకు దారితీసే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



**గగనతలం మూసివేత – విమాన రాకపోకలపై ప్రభావం**

భద్రతా కారణాలతో ఇజ్రాయెల్ తన గగనతలాన్ని పౌర విమానాలకు తాత్కాలికంగా మూసివేసింది. అంతర్జాతీయ విమానాల రాకపోకలు నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు ఇరాన్‌లో కమ్యూనికేషన్ వ్యవస్థలపై ప్రభావం పడినట్లు సమాచారం. పలు ప్రాంతాల్లో మొబైల్ ఫోన్ సేవలు నిలిచిపోవడంతో సమాచార మార్పిడి అంతరాయం ఏర్పడింది.

**ప్రాంతీయ ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం**

తాజా పరిణామాలతో మధ్యప్రాచ్య ప్రాంతంలో యుద్ధ వాతావరణం మరింత తీవ్రరూపం దాల్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇరాన్ నుంచి ప్రతిదాడులు జరిగే అవకాశంపై అంతర్జాతీయ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది. అణు ఒప్పంద వివాదాలు, భద్రతా ఆందోళనలు, ప్రాంతీయ శక్తుల మధ్య పెరుగుతున్న విభేదాలు కలిసివచ్చి పరిస్థితిని మరింత సంక్లిష్టం చేస్తున్నాయని దౌత్య వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# ఫ్లై ఓవర్ల పనులు ప్రారంభం

**మొదటిపేజీ తరువాయి**

ప్రభుత్వం భారీ ప్రణాళికను అమలు చేయడానికి ముందుకొచ్చింది. పార్క్ చుట్టూ మొత్తం ఏడు ఫ్లై ఓవర్లు, ఏడు అండర్‌పాస్‌ల నిర్మాణానికి అధికారికంగా శ్రీకారం చుట్టారు. హెచ్‌సిటీ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ఈ ప్రాజెక్టును అమలు చేస్తున్నారు. సుమారు రూ. 1000 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ పనులు రెండున్నర ఏళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

**రెండు దశల్లో నిర్మాణం**

ఈ భారీ ప్రాజెక్టును రెండు భాగాలుగా విభజించారు. ప్రాజెక్టు-1లో భాగంగా బంజారాహిల్స్ రోడ్ నెంబర్-2 నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు ఫ్లైఓవర్ మరియు అండర్‌పాస్ నిర్మాణం చేపడుతున్నారు. ఈ నిర్మాణం పూర్తయితే కేబీఆర్ పార్క్ జంక్షన్ పూర్తిగా సిగ్నల్ ఫ్రీగా మారనుంది. దీంతో ఈ ప్రాంతంలో తరచూ ఎదురయ్యే ట్రాఫిక్ జామ్ సమస్య గణనీయంగా తగ్గుతుందని అధికారులు చెబుతున్నారు.

సాగర్ సొసైటీ వద్ద కూడా అండర్‌పాస్ నిర్మాణం చేపట్టనున్నారు. ఇది పూర్తయితే ఆ జంక్షన్‌లో కూడా సిగ్నల్ అవసరం లేకుండా వాహనాలు సాఫీగా ప్రయాణించే అవకాశం ఉంటుంది. రోజుకు వేల సంఖ్యలో వాహనాలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తున్నందున ఈ మార్పులు కీలకమని ట్రాఫిక్ నిపుణులు పేర్కొంటున్నారు. ప్రాజెక్టు-2లో భాగంగా క్యాన్సర్ హాస్పిటల్ నుంచి అగ్రసేన్ మహారాజ్ జంక్షన్, రోడ్డు నెంబర్ 45, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మించనున్నారు. ఈ మొత్తం నిర్మాణం పూర్తయితే కేబీఆర్ పార్క్ చుట్టూ ఉన్న ప్రధాన కూడళ్లన్నీ సిగ్నల్ ఫ్రీ జోన్‌గా మారతాయి.

**ఇప్పటికే ప్రారంభమైన పనులు**

ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రారంభ పనులు ఇప్పటికే మొదలయ్యాయి. ముఖ్యంగా పిల్లర్ల నిర్మాణం వేగంగా చేపట్టాలని నిర్ణయించారు. రెండున్నర నెలల వ్యవధిలో పిల్లర్ల పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. రోడ్డు ఇంజనీరింగ్ విభాగం, ట్రాఫిక్ పోలీసులు కలిసి ప్రదేశాలను పరిశీలించి పనుల ప్రణాళికను ఖరారు చేశారు. కేబీఆర్ పార్క్ నుంచి సాగర్ సొసైటీ వరకు అవసరాన్ని బట్టి రెండు వైపులా సింగిల్ రోడ్ విధానంలో వాహనాల రాకపోకలు కొనసాగించేందుకు నిర్ణయం తీసుకున్నారు. నిర్మాణ పనుల సమయంలో ప్రజలకు ఇబ్బంది తక్కువగా ఉండేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.

**ట్రాఫిక్ ఆంక్షలు అమల్లోకి**

నిర్మాణ పనుల కారణంగా కొన్ని మార్గాల్లో ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేస్తున్నారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, కేబీఆర్ పార్క్ ఎంట్రన్స్ (గేట్-1), ముగ్ధ జంక్షన్ ప్రాంతాల్లో ప్రధానంగా మార్పులు చోటుచేసుకున్నాయి. వాహనదారులు ముందుగానే మార్గాలను తెలుసుకుని ప్రయాణించాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు.


బంజారాహిల్స్ రోడ్ నెంబర్-1 నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వైపు వెళ్లేవారు రోడ్ నెంబర్-10, క్యాన్సర్ హాస్పిటల్, అగ్రసేన్ ఐలాండ్, భారతీయ విద్యా భవన్ మార్గంగా వెళ్లాలి.

మాసాబ్ ట్యాంక్ నుంచి కేబీఆర్ పార్క్, జూబ్లీహిల్స్ వైపు వెళ్లే వాహనాలు విరించి హాస్పిటల్ రోడ్ నెంబర్-12 జంక్షన్ వద్ద ఎడమవైపు తిరిగి అగ్రసేన్ ఐలాండ్ మార్గాన్ని ఉపయోగించాలి.

ఎన్ఎఫ్‌సీఎల్ నుంచి శ్రీనగర్ కాలనీ, సాగర్ సొసైటీ, ఇందిరానగర్, లేబర్ అడ్డా మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్‌కు వెళ్లేలా మార్గం నిర్దేశించారు.

జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 36/45 నుంచి ఎన్ఎఫ్‌సీఎల్ వైపు వెళ్లేవారు ఇందిరానగర్, శ్రీరామ్ నగర్ కాలనీ మార్గాన్ని ఉపయోగించాలి.

ఈ మార్గమార్పులపై స్పష్టమైన బోర్డులు ఏర్పాటు చేసి వాహనదారులకు సూచనలు ఇస్తున్నారు. ట్రాఫిక్ సిబ్బంది కీలక కూడళ్ల వద్ద విధుల్లో ఉండి మార్గనిర్దేశం చేస్తున్నారు.



**లక్ష్యం.. సిగ్నల్ ఫ్రీ సర్కిల్**

ప్రస్తుతం కేబీఆర్ పార్క్ చుట్టూ ఉన్న కూడళ్లలో పీక్ అవర్స్ సమయంలో భారీగా ట్రాఫిక్ నిలుస్తోంది. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో వాహనదారులు గంటల తరబడి ఇరుక్కుంటున్నారు. ఈ సమస్యను పూర్తిగా తొలగించేందుకు సిగ్నల్ ఫ్రీ సర్కిల్‌గా మార్చడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు పూర్తయితే వాహనాలు ఎక్కడా ఆగకుండా సాగిపోతాయి. ప్రయాణ సమయం తగ్గడంతో పాటు ఇంధన వినియోగం కూడా తగ్గుతుందని అధికారులు చెబుతున్నారు. కాలుష్యం కూడా కొంతవరకు తగ్గే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు.

**ప్రజలకు సూచనలు**

నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలో కొంత ఇబ్బంది తప్పదని అధికారులు స్పష్టం చేశారు. అయితే దీర్ఘకాల ప్రయోజనాల దృష్ట్యా ప్రజలు సహకరించాలని కోరుతున్నారు. అవసరం లేకపోతే ఆ ప్రాంతాలను తప్పించుకోవాలని, ప్రత్యామ్నాయ మార్గాలు వినియోగించాలని సూచించారు. అలాగే రష్ అవర్స్‌లో ప్రయాణాలను తగ్గించడం, కార్‌పూలింగ్ చేయడం వంటి మార్గాలను కూడా పరిశీలించాలని ట్రాఫిక్ అధికారులు సూచిస్తున్నారు. అత్యవసర సేవలకు ఆటంకం కలగకుండా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు.

**భారీ ప్రాజెక్టుతో నగర రూపు మార్పు**

ఈ ప్రాజెక్టు పూర్తయితే కేబీఆర్ పార్క్ పరిసర ప్రాంతం పూర్తిగా కొత్త రూపు సంతరించుకోనుంది. నగర అభివృద్ధిలో ఇది కీలక మైలురాయిగా నిలుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. రెండున్నర ఏళ్లలో నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో అధికారులు కసరత్తు చేస్తున్నారు. మొత్తానికి, ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు చేపట్టిన ఈ భారీ ప్రణాళిక నగర వాసులకు భవిష్యత్తులో ఉపశమనం కలిగించనుంది. ప్రస్తుతం కొంత ఇబ్బంది ఉన్నా, పూర్తయిన తర్వాత ప్రయాణం సులభంగా, వేగంగా మారుతుందని అధికారులు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. వాహనదారులు సహకరించాలని మరోసారి విజ్ఞప్తి చేశారు.

## నేటి బాలలే... రేపటి శాస్త్రవేత్తలు...

**శంకర్ పల్లి, ఫిబ్రవరి 28(ప్రజాస్వరం):**

విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని శంకర్పల్లి మాస్టర్ మైండ్స్ పాఠశాల చైర్మన్ రాజు సంగని పేర్కొన్నారు. శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని మాస్టర్ మైండ్స్ పాఠశాలలో శనివారం గ్రాడ్యుయేషన్ డే మరియు, వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా రాబోయే రోజుల్లో శాస్త్ర సాంకేతిక రంగాలలో విద్యార్థులు తమ ప్రతిభను చాటే విధంగా పాఠశాల స్థాయి నుంచే బోధన అభ్యాస ప్రక్రియలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కళాత్మక రంగాలు శాస్త్ర సాంకేతిక రంగాలలో ప్రతిభ కనబరచడానికి వీలుగా బోధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎన్ వెంకటరమణ, ఏ నాగరాజ్, ఎం శ్రీధర్ రావు, ప్రిన్సిపల్ ఎన్ ఉషారాణి మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.







## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత.

- **డ్రైవింగ్ చేసే సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్ వినియోగించరాదు.**
- **భద్రతపై డ్రైవర్లకు అవగాహన సదస్సు.**
- **ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు.**

**శంకర్ పల్లి ఫిబ్రవరి 28(ప్రజాస్వరం):**

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, రోడ్డు ప్రమాదాల నివారణ మరియు సురక్షిత ప్రయాణం పై ప్రతి ఒక్కరు అవగాహనా కలిగి ఉండాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న "అరైవ్ ఆలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం ఫ్యూచర్ సిటీ కమిషనరేట్, రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలంలోని మోకిలా పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐ వీరబాబు ఆధ్వర్యంలో డ్రైవర్లకు రోడ్డు భద్రత మరియు సురక్షిత ప్రయాణం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సిఐ వీరబాబు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు కుటుంబాలను తీవ్రంగా దెబ్బతీస్తాయని, జాగ్రత్తలతోనే ప్రమాదాలు నివారించవచ్చని అన్నారు. ప్రతి ఒక్క డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. స్కూల్, కాలేజీ బస్సులు సురక్షిత స్థితిలో ఉన్నాయో లేదో తరచూ తనిఖీ చేయాలని సూచించారు. డ్రైవర్లకు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు సాధారణ ఆరోగ్య పరీక్షలను కూడా నిర్వహించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల మీతో పాటు ఎదుటి వాళ్ళకు కూడా ప్రమాదాలు జరగవచ్చని గుర్తు చేశారు. డ్రైవింగ్ చేసే సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్ వినియోగించరాదని అన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపర్యమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థుల ప్రాణాలు ఎంతో విలువైన అని ప్రతి విద్యా సంస్థ భద్రత నిబంధనలను పాటిస్తూ విద్యార్థులకు సురక్షిత ప్రయాణం కల్పించాలని పోలీసులు కోరారు.



# వికారాబాద్ లో మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య




**వికారాబాద్ ఫిబ్రవరి 28(ప్రజాస్వరం):**

రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ శాఖలో పనిచేస్తున్న కానిస్టేబుళ్లు ఎస్సైలు ఆత్మహత్యలు చేసుకోవడం సంచలనంగా మారింది. మానసిక వత్తుళ్ళ లేక వ్యక్తిగత సమస్యల వేధింపుల తెలియదు కానీ తాజాగా వికారాబాద్ జిల్లాలో ఓ మహిళా కానిస్టేబుల్ చున్నీతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన శనివారం పట్టణంలోని గంగారం సాయిబాబా కాలనీలో జరిగింది. మహిళా జిల్లా ఎస్పీ ఉన్న పోలీస్ శాఖలో ఓ మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకోవడం సంచలనంగా మారింది. కారణాలు ఏమైనా జిల్లాలో కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకోవడం మొదటిది. వివరాల్లోకి వెళ్ళితే వికారాబాద్ జిల్లా కో ట్ పల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళ కానిస్టేబుల్ దివ్య శనివారం నాడు తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కోట్ పల్లి పోలీస్ స్టేషన్ లో పోస్టింగ్ అయినప్పటికీ ధరూర్ సీఐ రైటర్ గా విధులు నిర్వహిస్తుంది. ఈ మేరకు ఆమె ఇంట్లో ఎవరు లేరు సమయంలో చున్నీతో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య కు పాల్పడింది. ఈ మేరకు వికారాబాద్ సిఐ రఘు కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సిఐ రఘుకుమార్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. వికారాబాద్ పట్టణంలోని గంగారం సాయిబాబా కాలనీలో నివాసం ఉంటున్న మహిళా కానిస్టేబుల్ దివ్య ఆత్మహత్యపన పడినట్లు తెలియజేశారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు. సంఘటన స్థలంలో ఒక లేఖ దొరికిందని అందులో నాన్న లేకపోవడం వల్లనే తమ కుటుంబానికి ఎన్ని కష్టాలు వచ్చాయని రాసినట్లు తెలియజేశారు. ఆత్మహత్య చేసుకోవడంలో ఎవరి ప్రమేయం లేదని లేఖలు పేర్కొన్నట్లు తెలియజేశారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం కానిస్టేబుల్ దివ్యకు ఆదివారం రోజు పెండ్లి చూపులు ఉన్నట్లు తెలియజేశారు. ఈ పెండ్లి తనకి ఇష్టం లేదని కానిస్టేబుల్ దివ్య తల్లితో తెలియ చేసింది. పోలీస్ శాఖ లో పనిచేస్తున్న ఒక కానిస్టేబుల్ కానిస్టేబుల్ దివ్య ను పెళ్లి చేసుకుంటానని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. కానీ ఆ కానిస్టేబుల్ తో పెళ్లి చేసుకోవడానికి కానిస్టేబుల్ దివ్యకు ఇష్టం లేదు. ఈ విషయమై దివ్య కుటుంబ సభ్యులకు తెలియ చేసింది. కానీ కుటుంబ సభ్యులంతా పెండ్లికి దివ్య ఒప్పించే ప్రయత్నం చేశారు. శుక్రవారం రాత్రి దివ్య పెండ్లి విషయమై కుటుంబ సభ్యుల మధ్య చర్చ జరిగింది. తర్వాత గదిలో నిద్రపోవడానికి వెళ్ళిన దివ్య శనివారం తెల్లవారు రామన్న ఫ్యాన్ కు చున్నీతో ఉరి వేసుకొని ఆత్మహత్య కు పాల్పడింది. పోలీస్ ఉద్యోగం తనకి ఇష్టం లేదని డ్యూటీ ముగించుకొని ఇంటికి తిరిగి వచ్చేటప్పుడు చీకటి పడుతుందని ఆవేదన వ్యక్తం చేసినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఈ విషయమై వికారాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని వికారాబాద్ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం శవాన్ని బంధువులకు అప్పగించారు. కేసు దర్యాప్తు జరుగుతుంది.

# మేరు కులస్తుల సమస్యలను పరిష్కరించాలని డీఏఓకు వినతి పత్రం అందజేత

**కామారెడ్డి జిల్లా,ఫిబ్రవరి 28 (ప్రజాస్వరం)**

మేరు కులస్తుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ కామారెడ్డి జిల్లా బాన్సువాడ మేరు సంఘం సభ్యులు శనివారం రోజున డిఏఓకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాన్సువాడ మేరు సంఘం అధ్యక్షులు వి టూరి హనుమాన్లు మాట్లాడుతూ... కులవృత్తి మీద ఆధారపడి జీవిస్తూన్న తమ కులస్తులు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని కావున ప్రభుత్వ పరంగా వర్తించే ఫలాలను అందించి ఆదుకోవాలని కోరారు.మేర కులవృత్తి మీద ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు ప్రభుత్వ పాఠశాలల సంక్షేమ హాస్టల్లో తదితర ప్రభుత్వ శాఖల యూనిఫాం కుట్టించే పనిని మేరు కులస్తులకు మాత్రమే ఇప్పించాలని వారు కోరారు.నూతన టెక్నాలజీ తో వచ్చిన జూకి మిషన్లను సబ్సిడీతో అందించి ఆదుకోవాలని బీసీ కార్పొరేషన్ నుండి ప్రతి ఒక్క కార్మికునికి ఐదు నుండి 10 లక్షల రుణం నేరుగా ఇప్పించి 80% సబ్సిడీతో ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ మేరు సంఘం ఉపాధ్యక్షులు కొట్టురు మహేష్. రుద్రంగి వారి మహేందర్. జిల్లా ఉపాధ్యక్షులు సిలాంకోటి మహేష్,సభ్యులు కొట్టురు సురేష్,నందు,సంతోష్,రాజు తదితరులు పాల్గొన్నారు.




# కాలేజీ ఉద్యోగి భవనంపై నుంచి దూకి ఆత్మహత్య.

**కామారెడ్డి జిల్లా,ఫిబ్రవరి 28 (ప్రజాస్వరం)**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలో కుటుంబ సమస్యల నేపథ్యంలో కాలేజీ ఉద్యోగి భవనంపై నుంచి దూకి ఆత్మహత్య కు పాల్పడ్డాడు. ఈ సంఘటన కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండలం దుర్కి గ్రామ శివారులోని శ్రీ రామ్ నారాయణ కేడియా (ఎస్ఆర్ఎన్ కే) డిగ్రీ కళాశాలలో శనివారం చోటుచేసుకుంది. కాలేజీలో రికార్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న షేక్ అహ్మద్ (60) భవనం పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆత్మహత్యకు కుటుంబ సమస్యలే కారణమని తెలిసింది. షేక్ అహ్మద్ నిజామాబాద్ జిల్లా బోధన్ ప్రాంతానికి చెందిన వాడని సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం డెడ్ బాడీని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.







# శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల వేడుకలు

**కామారెడ్డి జిల్లా,ఫిబ్రవరి 28 (ప్రజాస్వరం):**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలో బీర్కూరు మండలం తిమ్మాపూర్ శివారులోని "తెలంగాణ తిరుమల దేవస్థానం" శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈరోజు చివరిరోజు సందర్భంగా మహాపూర్ణాహుతి అనంతరం శ్రీవారు పుష్కరీలో చక్రస్నానం కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి పుష్ప దంపతులు పోచారం తో కలిసి చక్రస్నానం కార్యక్రమంలో పాల్గొన్న పోచారం శంభు రెడ్డి ప్రేమల దంపతులు,ఆలయ కమిటీ సభ్యులు స్వామి వారిని పుష్కరీ లో చక్ర స్నానం అనంతరం పోచారం శ్రీనివాస రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పుష్కరీ లో దిగి స్నానం చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు,నాయకులు,భారీ ఎత్తున భక్తులు ఈ బ్రహ్మోత్సవాలలో పాల్గొన్నారు.





# జిల్లా పరిషత్ పాఠశాలలో స్వయం సపరిపాలనదినోత్సవం

- **ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ హరికృష్ణ**

**సంగారెడ్డి ఫిబ్రవరి 28(ప్రజాస్వరం):**


జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తంగడపల్లి యందు శనివారం నాడు విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం మరియు జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమం ఉద్దేశించి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ హరికృష్ణ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైందని మరియు గురువుకు స్థానం చాలా ఉన్నతంగా ఉంటుందని మామూలు స్థాయి వ్యక్తి నుంచి దేశ అత్యున్నత స్థాయి వ్యక్తుల వరకు అందరూ ఉపాధ్యాయుల ద్వారా తీర్చిదిద్దిన వారేనని తెలిపినారు స్వయం పరిపాలన దినోత్సవ సందర్భంగా ఒకరోజు ఉపాధ్యాయులు కావడం వల్ల విద్యార్థులకు పాఠశాల అడ్మినిస్ట్రేషన్ ఉపాధ్యాయ వృత్తి యొక్క విలువలు మరియు సాధక బాధలు చదువు యొక్క ప్రాముఖ్యత తెలిసి వస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా సాయి చరణ్ డిఇఓ అరుణ్ కుమార్ ఉపాధ్యాయ ఉపాధ్యాయునులుగా నవ్య శ్రీ వైష్ణవి దీవెన కీర్తన సమీరా రాకేష్ హర్షవర్ధన్ ఉదయ్ నరసింహ పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు శివలింగ. శంకర్రావు రాములు. దేవదాస్. సంతోష్ కుమార్. మురళీకృష్ణ. శ్రీమతి శ్రీదేవి. శ్రీమతి కల్పనా మేడం పాల్గొన్నారు.




# 12 వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమతను ఘనంగా సన్మానించిన శ్రీ వేంకటాచల దివ్యక్షేత్ర ఆలయ కమిటీ సభ్యులు

**సంగారెడ్డి ఫిబ్రవరి 28(ప్రజాస్వరం):**

సదాశివపేట పట్టణంలోని వెంకటాపూర్ గ్రామంలో స్వయంబు అద్భుత శ్రీ వేంకటాచల దివ్యక్షేత్రమును సందర్శించిన సదాశివపేట పట్టణానికి చెందిన 12 వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత తన అనుచరులతో కలిసి ఆలయ ప్రధాన అర్చకుల వేద మంత్రోచ్చారణలతో శ్రీ వెంకటేశ్వర స్వామికి అర్చన కార్యక్రమాన్ని నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ అర్చకులు అఖిలేష్ పాండే ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు చిల్వేరి వెంకటేశం, ప్రధాన కార్యదర్శి తాటికొండ నాగనాథ్, మల్లిఖార్జున్ సుధాకర్, చీకుర్తి అంబయ్య, నాగారం పెంటయ్య, గోపాల్, గ్రామ సర్పంచ్ ఒగ్గు శ్రీనివాస్, ఇశ్రీతాబాద్ సర్పంచ్ బల్ రామ్ అనిత శ్రీనివాస్, పండల శమంత, జగదీశ్వర్ పంతులు, అఖిల్, సూర్యపేట సుగుణ, సోమ శంకర్ మరియు పి. ఎం. ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక అవగాహన

**సంగారెడ్డి ఫిబ్రవరి 28(ప్రజాస్వరం):**

సదాశివపేట మండలంలోని ప్రభుత్వ న్యూ హైస్కూల్ (రవీంద్ర మోడల్ హైస్కూల్ సమీపంలో) లో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో IMPACT CLUB INTERNATIONAL. వ్యక్తిత్వ వికాస నిపుణులు ఆంజనేయ చారి. పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలి, అందుబాటులో ఉన్న వనరులను ఎలా సమర్థవంతంగా వినియోగించుకోవాలి, సరైన ఆహారపు అలవాట్లు ఎలా ఉండాలి, ప్రస్తుత డిజిటల్ యుగంలో సోషల్ మీడియాను ఎలా ఉపయోగించాలి వంటి అంశాలపై సమగ్రంగా వివరించబడింది. అలాగే ప్రతి సబ్జెక్టును ఎలా చదవాలి, సమాధాన పత్రంపై ఎలా రాయాలి, స్టడీ స్కిల్స్ మరియు స్టడీ ఎటిక్వెట్స్ మెదడు శక్తిని ఎలా వినియోగించుకోవాలి, బ్రెయిన్ సైకాలజీని ఎలా అర్థం చేసుకోవాలి వంటి విషయాలను స్పష్టంగా తెలియజేశారు. విద్యార్థులు ఈ సూచనలను అత్యంత శ్రద్ధగా ఆలకించి, మానసిక ఒత్తిడికి లోనుకాకుండా ధైర్యంగా పరీక్షలను రాయాలని ప్రతిజ్ఞ చేశారు. “పరీక్షలను ఆత్మవిశ్వాసంతో, అలవోకగా రాస్తాము” అని వారు సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంపై ప్రధానోపాధ్యాయులు రవి సార్ మరియు ఉపాధ్యాయులు అనంతరాం సార్ సంతోషం వ్యక్తం చేస్తూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. మొత్తంగా, ఈ కార్యక్రమం విద్యార్థులకు పరీక్షలపై స్పష్టమైన దిశానిర్దేశం ఇవ్వడమే కాకుండా, వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింది. విద్యార్థులు ఈ అవగాహనను చక్కగా అర్థం చేసుకుని, ఉత్తమ ఫలితాల సాధనకు సిద్ధమయ్యారు.




# పద్మశాలి సేవా సంఘం1ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం

- **పట్టణ పద్మశాలి సంఘం 1 అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం**

**సంగారెడ్డి ఫిబ్రవరి 28(ప్రజాస్వరం):**

మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన పద్మశాలి కౌన్సిలర్లకు పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నాడు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పట్టణ పద్మశాలి సేవా సంఘం1 అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలో గెలుపొందిన పద్మశాలి కౌన్సిలర్లకు మరియు చైర్మన్ , వైస్ చైర్మన్ లకు సన్మానించడం జరుగుతుందని ఒక ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమానికి 7 డైవాల అధ్యక్ష, కార్యదర్శులు మరియు పద్మశాలి బంధువులందరూ



పాల్గొని విజయవంతం చేయాలని పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం కోరడం జరిగింది.

ప్రజాస్వరం PRAJASWARAM తెలుగు దినపత్రిక
01.03.2026
ఆదివారం | హైదరాబాద్
www.prajaswaramdaily.com




## కామారెడ్డి జిల్లాలో లా అండ్ ఆర్డర్ అదుపు తప్పుతుంది

- **నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**

**కామారెడ్డి జిల్లా,ఫిబ్రవరి 28 (ప్రజాస్వరం):**

గతంలో సీఎం కేసీఆర్ హిందువులపై అవమానించే విధంగా హిందుగాళ్లు బొందుగాళ్లు అంటే తెలంగాణ ప్రజలు ఆయనను బొంద పెట్టారని ఆయనకు పట్టిన గతే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పట్టడం ఖాయమని నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ తీవ్రస్థాయిలో విమర్శించారు. శనివారం కామారెడ్డి నుండి బాన్సువాడకు వెళ్తున్న ఎమ్మెల్యే ని గాంధారి క్రాస్ రోడ్ లో పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో దేవి దేవతల మీద ప్రమాణం చేసి గెలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో హిందూ ఆలయాలపై, దేవతలపై, హిందూ మహిళలపై దాడులు జరగడం అరాచకమని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వం గుండాయిజానికి పరాకాష్ట అని విమర్శించారు.మన మున్సిపల్ ఎన్నికల తర్వాత కామారెడ్డిలో తమ ఎమ్మెల్యే పై దాడులు, బాన్సువాడ పట్టణంలో హిందూ మహిళపై దాడి ఘటన, ఓల్డ్ సిటీలో హనుమాన్ ఆలయం పై దాడి ఘటన చూస్తుంటే హిందువులందరూ కాంగ్రెస్ పార్టీపై విసిగిపోతున్నారని ఎమ్మెల్యే అన్నారు. రేవంత్ రెడ్డి గా ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి కాంగ్రెస్ అంటే ముస్లిం ముస్లిం అంటే కాంగ్రెస్ అని చెప్పడమే కాకుండా తనను రేవంత్ ఉద్దీన్ అని పలకమని చెప్పడం సిగ్గుమాలిన చర్య అని మండిపడ్డారు. ఇకపై ఇలానే హిందూ దేవతలపై, హిందూ ఆలయాలపై, హిందూ ప్రజలపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమని రేవంత్ సర్కార్ కి తగిన గుణపాఠం ప్రజలే చెప్తారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.





## ఉద్యోగ విరమణ అభినందన సన్మాన మహోత్సవం.

**వలిగొండ ఫిబ్రవరి 28(ప్రజాస్వరం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంపీహెచ్ఏ (ఎఫ్) ఆర్రూర్ గ్రామ సబ్ సెంటర్ వైద్య ఆరోగ్యశాఖలో 28 సంవత్సరాలు విశేష సేవలు అందించి ఎం పి హెచ్ (ఎఫ్) పదవి విరమణ పొందిన కేశవదాసు శోభారాణి పదవి విరమణ సబ్ అధ్యక్షత వహించిన డాక్టర్ వేణు మాధవి ఆధ్వర్యంలో కేశవదాసు కుటుంబంలో 12021965 జన్మదినం జన్మస్థలము మద్దిరాల గ్రామం సూర్యాపేట జిల్లా విద్యాభ్యాసం ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు మద్దిరాల గ్రామంలో చదువుకుంటూ 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు నల్లగొండ రామగిరి హైస్కూల్లో చదివి 1992లో ఏఎన్ఎం కోర్సు(ఎం పి హెచ్ డబ్ల్యు) పూర్తి చేసి 15061998 సంవత్సరంలో వలిగొండ మండలం ఆరూర్ గ్రామ సబ్ సెంటర్ కేంద్రంలో ఉద్యోగం ఆరంగేట్రం చేస్తూ 15082001 నుండి వరల్డ్ పాపులేషన్ డే అవార్డులు పొందినది. ఈ సంవత్సరం జిల్లా కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా 2601 2026 జిల్లా స్థాయిలో అవార్డు పొందినది. 28022026 పదవి విరమణను మంగళ హారతులు ఇస్తూ కోలాటాల పాటలతో డప్పు వాద్యాలతో ఆమెను స్వాగతించారు. ఆమె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వేములకొండ, అరూర్, చుట్టుప్రక్కల ఉన్న గ్రామాలకు ఆమె చేసిన మేలు మరువలేమని ప్రజలు అన్నారు. ఈరోజు ఉద్యోగ పదవి విరమణ పొందిన సందర్భంగా డిపార్ట్మెంట్ అధికారులు ఆశా కార్యకర్తలు ప్రజలు ఆమె ఆ కుటుంబం ఆరోగ్యాలతో ఎల్లప్పుడూ మంచిగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మనోహర్ రావు విశిష్ట అతిథులు యశోద ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామకృష్ణ అధికారి డాక్టర్ వంశీకృష్ణ జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ వీణ జిల్లా ప్రోగ్రాం అధికారి ఆత్మీయ అతిథులు డాక్టర్ సుమన్ కళ్యాణ్ సూర్యాపేట డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రసిద్ అర్థ ఆర్థోపెటిక్ సర్జన్ డాక్టర్ సంతోష్‌రెడ్డి డాక్టర్ రవి డాక్టర్ జ్యోతి డాక్టర్ ఉమా మహేశ్వరి ఎస్ హెచ్ ఓ రమేష్ వివిధ మండలాల డాక్టర్లు ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు సర్పంచులు మాజీ ఎంపీటీసీలు వివిధ గ్రామాల సంఘబంద లీడర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.









# భవిష్యత్ శాస్త్రవేత్తల తలంపు

- **వనపర్తిలో మదర్స్ ల్యాప్ హైస్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ.**

**వనపర్తి,ఫిబ్రవరి 28 (ప్రజాస్వరం):**

భవిష్యత్ శాస్త్రవేత్తలను తీర్చిదిద్దే స్ఫూర్తిదాయక వేదికగా వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హైస్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరుపుకోబడ్డాయి. విద్యార్థులు తమ స్వీయ ఆలోచనలను, సృజనాత్మకతను ప్రతిబింబించే వివిధ శాస్త్రీయ నమూనాలు, ప్రయోగాలను ప్రదర్శించి పాఠకులను ఆకట్టుకున్నారు. జీవశాస్త్రం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రానికి చెందిన ప్రయోగాలు నిత్యజీవితం, సామాన్య జీవన పరిస్థితులకు అన్వయిస్తూ విద్యార్థులు చూపిన నైపుణ్యాలు ప్రత్యేకంగా చూసిన ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్నాయి. ఈ విధమైన సైన్స్ ప్రదర్శనలు పిల్లలలో పరిశోధనా దృక్పథాన్ని, సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పరిశీలకులు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ అబ్దుల్ ముబీన్ మాట్లాడుతూ, “విజ్ఞాన శాస్త్రం కేవలం పుస్తక పఠనం మాత్రమే కాదు. మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అర్థం చేసుకోవడం, సమస్యలను శాస్త్రీయ దృక్పథంతో పరిష్కరించగల సామర్థ్యం అనేది నిజమైన విజ్ఞానం,” అని అన్నారు. పాఠశాలల్లో నిర్వహించే సైన్స్ ప్రదర్శనలు భవిష్యత్ శాస్త్రవేత్తలను తీర్చిదిద్దే కేంద్రాలుగా ఉంటాయని ఆయన చెప్పారు. భారతీయ శాస్త్రవేత్త సర్ సి.వి. రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ కనుగొన్న ఘటనను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. మానవ సుఖ సౌకర్యాల వెనుక శాస్త్రవేత్తల కృషి, త్యాగం, అంకితభావం ఉన్నాయని, అవి మనం గమనించాల్సినవని ప్రిన్సిపల్ అన్నారు.



గుండుసూదీ నుండి విమానాలు, ఉపగ్రహాలు, రాకెట్లు, యుద్ధ రంగాల్లో అత్యాధునిక సాంకేతికత వరకు మానవుల సాధనాలు శాస్త్రవేత్తల నిరంతర కృషిని ప్రతిబింబిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. శాస్త్రవేత్తల సేవలను స్మరించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పాఠశాల ప్రధానోక్తి తెలిపారు. ఈ కార్యక్రమన్ని వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు ప్రారంభించారు.నేషనల్ గ్రీన్ కార్ప్స్ జిల్లా కోఆర్డినేటర్ సుదర్శన్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రతిభను చూసి ఆయనలు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో శాస్త్రీయ చైతన్యాన్ని పెంపొందించడంలో కీలకంగా మారుతాయని పేర్కొన్నారు.



## మార్చి 31 లోపు పట్టణంలోని ఆస్తి పన్ను 100% వసూలు చేయాలి.

- **మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్.**

**వనపర్తి,ఫిబ్రవరి 28 (ప్రజాస్వరం):**



పట్టణ అభివృద్ధికి కీలకమైన ఆస్తి పన్నుల వసూలును మార్చి 31 వరకు 100 శాతం వసూలు చేయాలని మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్‌మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్ పాల్గొన్నారు. సమావేశంలో అన్ని వార్డు అధికారులు, మున్సిపల్ ఉద్యోగులు హాజరయ్యారు. చైర్మన్ మాధవి రమేష్ మాట్లాడుతూ, “కేంద్ర ప్రభుత్వ 15 ఆర్థిక సంఘం నిధులు మున్సిపా... చెల్లించడం ద్వారా పట్టణ అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలి. అని తెలిపారు. సమావేశంలో కమిషనర్ వెంకటేశ్వర్లు, వైస్‌చైర్మన్ మధుసూదన్ గౌడ్ అధికారులతో పాటు మున్సిపల్ ఉద్యోగులకు లక్ష్య సాధనలో కఠినత చూపమని సూచించారు. చివరగా,చైర్మన్‌మాధవిరమేష్‌ఆస్తిపన్నువసూలు పూర్తిగాజరగకపోతేపట్టణఅభివృద్ధిపనులుసవాళ్లతోఎదుర్కోవలసిఉంటుందనిఅన్నారు.

## ఘనంగా గాయత్రి స్కూల్లో స్వపరిపాలన దినోత్సవం.

**వలిగొండ ఫిబ్రవరి 28(ప్రజాస్వరం):**

లిగొండ పట్టణంలోని గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఈరోజు సెల్ఫ్ గవర్నమెంట్ డే జరిగింది. ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు ప్రభుత్వ ఉద్యోగుల మరియు ఉపాధ్యాయుల వేషధారణలో వచ్చి తమ బాధ్యతను నిర్వర్తించారు. దానిలో భాగంగానే ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి వేషధారణలో పదవ తరగతి విద్యార్థులు గూడూరు సాత్విక్ రెడ్డి మరియు హుజ్జెర్ ఆకట్టుకున్నారు. ప్రిన్సిపల్ వేషధారణలో అక్షయ, జెడ్పీ చైర్మన్ ఉషశ్రీ,కలెక్టర్ గా ఝాన్సీ ఎంఈఓగా శరణ్య, ఎంపీడీవో గా అక్షిత, గవర్నర్ గా హర్షశ్రీ సర్పంచ్ గా తులసీరామ్ హోమ్ మినిస్టర్ గా సాయి నిహాల్ డీఈవోగా సాయి సంజన తమ విధులను నిర్వర్తించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ అనురాధ గారు పిల్లలకు సూచనలు ఇస్తూ క్రమశిక్షణతో మెలిగే ప్రతి విద్యార్థి జీవితంలో అత్యున్నత శిఖరాలను చేరుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## మద్యం మత్తులో డబ్బుల కోసం తల్లిని హింసించి సజీవదహనం చేసిన యువకుడు.

**కామారెడ్డి జిల్లా ఫిబ్రవరి 28 (ప్రజాస్వరం):**

మానవత్వం మంటగలుస్తోంది. కన్నతల్లిపైనే కసాయి కొడుకు తన కర్కశత్వం చూపాడు. నవమాసాలు కనిపెంచిన తల్లిని దారుణంగా హింసించి కల్లుసీసాతో దాడిచేసి అనంతరం సజీవదహనం చేశాడు.ఈ హృదయ విదారక ఘటన కోటగిరి లో చోటు చేసుకుంది.చెత్త సామాగ్రి సేకరించే వ్యక్తి..స్థానికుల సమాచారం..మండల కేంద్రానికి చెందిన ఓ చెత్త సామాన్లు సేకరించే వ్యక్తి తన తల్లితో నివాసముంటున్నాడు. మద్యానికి బానిసైన ఆ వ్యక్తి నిత్యం డబ్బుల కోసం తల్లిని వేధించేవాడు. ఇటీవల ఆమెకు పింఛన్ డబ్బులు రాగా.. వాటికోసం గొడవపడుతుండేవాడు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి విపరీతమైన మద్యం మత్తులో తల్లిపై దాడికి పాల్పడ్డాడు. సీసాతో తలపై కొట్టగా ఆమె స్పృహ కోల్పోయింది. అనంతరం ఆమెపై పాతదుస్తులు వేసి నిప్పంటించి సజీవ దహనం చేశాడు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు సమాచారం సేకరిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## జాతీయ ప్రతిభ ఉపకార వేతనానికి టేకులసోమారం విద్యార్థి ఎంపిక

**వలిగొండ ఫిబ్రవరి 28(ప్రజాస్వరం):**

కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో ఇచ్చే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ ఉపకార వేతనానికి టేకులసోమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని దంతూరి హరిణి ఎంపికయ్యారనీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ.కనకదుర్గ శనివారం ఒక ప్రకటనలో విలేకరులకు తెలియజేశారు.ఈ నేషనల్ స్కాలర్షిప్ ఎంపిక కావడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన పరీక్షలో దంతూరి హరిణి చక్కటి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి స్కాలర్షిప్ ఎంపికయ్యారు.ఈ స్కాలర్షిప్ తొమ్మిదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు నాలుగు సంవత్సరాల పాటు సంవత్సరానికి 12,000 ఉపకార వేతనం అందుకుంటారు. జాతీయ ఉపకార వేతనానికి ఎంపికైన విద్యార్థినినీ ఎంపిక పట్ల గ్రామ సర్పంచ్ పడమటి మమత నరేందర్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చేగూరి పద్మమ్మ , గ్రామ పెద్దలు,ఉపాధ్యాయ బృందం అభినందించారు.



## విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం వైపు దృష్టిని సారించాలి

**వలిగొండ ఫిబ్రవరి 28(ప్రజాస్వరం):**

రామన్నపేట మండల కేంద్రంలోని డోన్ బోస్కో హైస్కూల్లో శనివారం సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సైన్స్ ఆవిష్కరణలు ప్రయోగాలను ప్రదర్శించారు. పర్యావరణ రహిత ప్రయోగాలు సౌరశక్తి విద్యుత్ ఉపకరణాలు ఎగ్జిబిషన్ లో ప్రదర్శించారు. తోటి విద్యార్థులకు ప్రాజెక్టులపై వివరించారు. విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వైపు దృష్టిని సారించాలని, జ్ఞానాన్ని పెంచుకోవాలని కరస్పాండెంట్ పిజీవి చిట్టిబాబు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏడి పి జనార్దన్ రావు,స్కూల్ టీచర్స్ అనిల్ కుమార్,నవీన్ కుమార్,సయ్యద్ ఖదీర్,హీన, విజయలక్ష్మి, హిరన్మయి,మత్స్యగిరి,సుజాత, శ్రీకాంత్,జోజప్ప,సునీత,వెంకట్ కాంబ్లే,మహాలక్ష్మి, సుమ,జువేరియా,మాధవి, విజయ్ కుమార్,శ్రీలత, అశ్విని,రేష్మ,రమేష్,వెంకన్న, లింగస్వామి,శ్రీరామ్, నర్సయ్య,లక్ష్మి,సబిత , అండాలు,విద్యార్థులు పాల్గొన్నారు.




## విద్యార్థుల సృజనాత్మకతకు వేదికగా సైన్స్ ఫెయిర్

**కాప్రా ఫిబ్రవరి 28(ప్రజాస్వరం):**

కాప్రా సర్కిల్ డా. ఏఎస్ రావు నగర్ డివిజన్ అనుపురం కాలనీలోని గౌతమ్ మోడల్ స్కూల్లో శనివారం సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేశెట్టి ప్రసాద్ డా.ఏఎస్ రావు నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జ్యోతి వెలిగించి సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కేశెట్టి ప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులు రూపొందించిన వివిధ సైన్స్ నమూనాలను పరిశీలించి అభినందించారు. పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ, విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రతి సంవత్సరం సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.




## విద్యార్థుల ఆరోగ్య రక్షణకు 'హెల్త్ మిషన్–100'.

- **మార్చి 2 నుంచి జూన్ 9 వరకు ప్రత్యేక కార్యాచరణ.**
- **జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాయినాథ్ రెడ్డి.**

**వనపర్తి,ఫిబ్రవరి 28 (ప్రజాస్వరం ):**

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమగ్ర ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా జిల్లాలో 'హెల్త్ మిషన్-100' పేరుతో 100 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి తెలిపారు. మార్చి 2 నుంచి జూన్ 9, 2026 వరకు ఈ కార్యక్రమం కొనసాగనుంది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం బృందాలతో శనివారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రత్యేక స్క్రీనింగ్, ఐఎఫ్ఏ పంపిణీ కార్యక్రమం భాగంగా 6 నుంచి 18 ఏళ్ల లోపు విద్యార్థులకు పోషకాహార లోపాలు, కంటి చూపు సమస్యలు, ఎదుగుదల లోపాలపై ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. రక్తహీనత నివారణకు ప్రతి విద్యార్థికి హీమోగ్లోబిన్ పరీక్షలు చేసి, అవసరమైన వారికి ఐరన్ ఫోలిక్ యాసిడ్ (ఐఎఫ్ఏ) మాత్రలు పంపిణీ చేయనున్నారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ 14416 టోల్‌ఫ్రీ నంబర్‌తో టెలి-మానస్ సేవలను అందుబాటులో ఉంచారు. రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన, యోగా శిక్షణతో పాటు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణరక్షణకు ఉపయోగపడే సీపీఆర్‌పై కూడా శిక్షణ ఇవ్వనున్నారు. నాలుగు దశల్లో అమలు ఆరోగ్య శాఖ విజన్-2047కు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని నాలుగు దశల్లో అమలు చేయనున్నారు. మొదటి 30 రోజుల్లో మాతృ, శిశు, కిశోర, వృద్ధుల ఆరోగ్య సేవలపై దృష్టి. 31-45 రోజుల మధ్య క్యాన్సర్ సంరక్షణ, అంటువ్యాధులు కాని వ్యాధుల (ఎన్‌సీడీ) నివారణ చర్యలు. 46-75 రోజుల్లో అంటువ్యాధుల నియంత్రణ, ప్రజారోగ్య సన్నద్ధత బలోపేతం. 76-100 రోజుల మధ్య ప్రజల అవసరాలకు అనుగుణంగా అనుకూలీకరించిన వైద్య సేవలు. "జిల్లాలోని ప్రతి విద్యార్థి, బలహీన వర్గాలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే మా ప్రథమ ప్రాధాన్యం. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి" అని డాక్టర్ సాయినాథ్ రెడ్డి పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ పరిమళ, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు కృషి ,క్రమశిక్షణ ముఖ్యం

- **ఏపీ మోడల్ స్కూల్**

**చీరాల ఫిబ్రవరి 28 (ప్రజాస్వరం):**

ఏపీ మోడల్ స్కూల్ చీరాల నందు శనివారం 2026 సంవత్సరానికి సంబంధించిన 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థుల ఫేర్‌వెల్ డే వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ నాదెండ్ల ఆంజనేయులు మరియు ఎస్.ఎం.సి . చైర్మన్ దగ్గుబాటి రాంబాబు ఆధ్వర్యంలో స్కూల్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య సాగింది. ఈ కార్యక్రమానికి (ఎం.ఇ.ఓ-2 చీరాల) సుధారాణి ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పదో తరగతి విద్యార్థులు తమ భవిష్యత్తు లక్ష్యాల సాధనలో కృషి, క్రమశిక్షణ ముఖ్యమని సూచించారు. ఉపాధ్యాయుల పట్ల గౌరవభావం, తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చే విధంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపల్ నాదెండ్ల ఆంజనేయులు మరియు ఎస్ఎంసి. చైర్మన్ దగ్గుబాటి రాంబాబు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మొదటగా ప్రిన్సిపల్ నాదెండ్ల ఆంజనేయులు మాట్లాడుతూ, విద్యార్థులు తమ విద్యా ప్రయాణంలో సాధించిన విజయాలను అభినందించారు. పాఠశాలలో నేర్చుకున్న క్రమశిక్షణ, విలువలు, సమయపాలన భవిష్యత్ జీవితంలో ఎంతో ఉపయోగపడతాయని సూచించారు. ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని కృషి చేస్తే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని ప్రోత్సహించారు. గురువుల పట్ల గౌరవం, తల్లిదండ్రుల పట్ల కృతజ్ఞతాభావం ఎప్పటికీ నిలుపుకోవాలని సూచించారు. తదుపరి ఎస్ఎంసి. చైర్మన్ దగ్గుబాటి రాంబాబు మాట్లాడుతూ, విద్యార్థులు భవిష్యత్తులో సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. పాఠశాల పేరు ప్రతిష్ఠలను నిలబెట్టే విధంగా ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. విద్యతో పాటు సద్గుణాలు, నైతిక విలువలు కూడా ఎంతో ముఖ్యమని గుర్తుచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ అనుభూతులను పంచుకుంటూ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. తదుపరి ఇటీవల నిర్వహించిన ప్రీ ఫైనల్-2 పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ అలరించారు. జ్ఞాపకార్థంగా విద్యార్థులకు స్మారక చిహ్నాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పదో తరగతి విద్యార్థుల భవిష్యత్తు విజయవంతంగా ఉండాలని ఆకాంక్షిస్తూ వేడుకలు ముగిశాయి.





## ఆటపాటలతో అలరించిన చిన్నారులు

- **ముద్దులొలికే చిన్నారుల సందడి. అభ్యాసాల పండగ!**
- **వైభవంగా అనుపురం 'యూరోకిడ్స్' ప్రథమ వార్షికోత్సవం**

**కాప్రా ఫిబ్రవరి 28(ప్రజాస్వరం):**



కాప్రా సర్కిల్ డా ఏఎస్ రావు నగర్ డివిజన్ లో పిల్లల కేరింతలు.. రంగురంగుల దుస్తుల్లో చిన్నారుల నృత్య ప్రదర్శనలు.. వెరసి అనుపురం కాలనీలోని 'యూరోకిడ్స్' ప్లే స్కూల్ 2025 26 ప్రథమ వార్షికోత్సవం శనివారం కనుల పండువగా జరిగింది. వినూత్న బోధన పద్ధతులతో చిన్నారుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా సాగుతున్న ఈ పాఠశాల, విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రాధిక థియేటర్ రోడ్డులోని పరివార్ బాంకెట్ హాల్ వేదికగా ఈ వేడుకలను నిర్వహించారు. కళాకారుల్లా అలరించిన విద్యార్థులు పాఠశాల ప్రిన్సిపల్ జె. నాగపూజ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, ఆత్మవిశ్వాసాన్ని వెలికితీసేలా ఏర్పాటు చేసిన నృత్యాలు, నాటికలు ఆహూతులను మంత్రముగ్ధులను చేశాయి. ఆటపాటల ద్వారా అభ్యాసం, అనుభవాత్మక విద్యకు పెద్దపీట వేస్తూ సాగుతున్న తమ ప్రయాణంలో ఈ వార్షికోత్సవం ఒక కీలక మైలురాయి అని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఈ వేడుకకు విశిష్ట అతిథులుగా శోభరాణి, పూజ, గాయత్రి తో పాటు పలువురు విద్యావేత్తలు హాజరయ్యారు. చిన్నారుల తొలి అడుగులు, వారి అద్భుత ప్రతిభను చూసి తల్లిదండ్రులు మురిసిపోయారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నాగపూజ మాట్లాడుతూ.. ఇలాంటి వేడుకలు చిన్నారుల్లో మరింత ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయని తెలిపారు. వార్షికోత్సవ వేడుకల సందర్భంగా 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి నూతన ప్రవేశాలు (అడ్మిషన్లు) ప్రారంభమైనట్లు ప్రిన్సిపల్ వెల్లడించారు.

## చలో కరీంనగర్ తెలంగాణ ఉద్యమకారుల కృతజ్ఞత సదస్సును విజయవంతం చేద్దాం

- **ఉద్యమకారుల ఫోరంమండల అధ్యక్షులు మారగొని శ్రీనివాస్ గౌడ్**

**వలిగొండ ఫిబ్రవరి 28(ప్రజాస్వరం):**

వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది .ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సీమ శ్రీనివాస్ పిలుపుమేరకు మార్చి 1వ తేది ఆదివారం నిర్వహించే కృతజ్ఞత సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు మేనిఫెస్టోలో పెట్టిన సంక్షేమ పథకాలను హామీలను అమలుపరిచేందుకు ప్రభుత్వం ఒక కమిటీని వేస్తున్నందుకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు పొన్నం ప్రభాకర్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతగా కృతజ్ఞత సభను ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సభకు 33 జిల్లాల తెలంగాణ ఉద్యమకారులు హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది .ఈ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి .కార్యదర్శి కదిరేని స్వామి .జిల్లా సాంస్కృతిక శాఖ కన్వీనర్ మల్లం వెంకటేశం. కొండూరు శ్రీరాములు. కన్నెకంటి శ్రీనివాసచారి పాల్గొన్నారు.




## సేవలకు సత్కారం.

- **ఆర్టీసీ డిపో లో ఘన వీడ్కోలు.**
- **వనపర్తి డిపోలో పదవీ విరమణ పొందిన నలుగురికి సన్మానం.**

**వనపర్తి,ఫిబ్రవరి 28 (ప్రజాస్వరం):**

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో మూడున్నర దశాబ్దాల పాటు అంకితభావంతో సేవలందించి పదవీ విరమణ పొందిన నలుగురు సిబ్బందికి శనివారం ఘన సన్మానం నిర్వహించారు. వనపర్తి బస్ డిపోలో జరిగిన కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్ ముఖ్య అతిథిగా పాల్గొని వీవీ మూర్తి, రాములు, రహీం, నీలయ్యలను శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ, ఆర్టీసీ సంస్థ అభివృద్ధి ఉద్యోగుల కష్టపాట్ల ఫలితమని పేర్కొన్నారు. ప్రయాణికుల సేవే పరమావధిగా భావించి విధులు నిర్వహించిన వారి సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీఎం, సీఐతో పాటు ఆర్టీసీ నాయకులు వహీద్, డీఆర్ గౌడ్, బీఎన్ రావు, మురళీకృష్ణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. సేవా విరమణ పొందిన సిబ్బంది తమ అనుభవాలను పంచుకుని సహచరులకు కృతజ్ఞతలు తెలిపారు.




## వనపర్తి జిల్లా గ్రామీణ యువతకు స్వయం ఉపాధి దిశగా బంగారు బాట.

- **ఉచిత శిక్షణ,భోజన సదుపాయం.**
- **సర్టిఫికెట్‌తో బ్యాంకు రుణాలకు అవకాశం.**
- **యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఆర్‌సెటి) లో కోర్సులు త్వరలో ప్రారంభం..**

**వనపర్తి,ఫిబ్రవరి 28 (ప్రజాస్వరం):**



వనపర్తి జిల్లా గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకుల కోసం స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించే దిశగా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఆర్‌సెటి) ముందుకు వస్తోంది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ సంస్థలో పలు ఉచిత శిక్షణా కోర్సులు త్వరలో ప్రారంభం కానున్నట్లు సంస్థ డైరెక్టర్ అనిల్ కుమార్ తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులకు అర్హత. వనపర్తి జిల్లా గ్రామీణ ప్రాంతానికి చెందిన 10వ తరగతి ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతీ యువకులు ఈ కోర్సులకు అర్హులని ఆయన పేర్కొన్నారు. స్వయం ఉపాధి పట్ల ఆసక్తి, నేర్చుకునే తపన ఉన్నవారికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. శిక్షణ కాలంలో పూర్తి ఉచిత సదుపాయాలు శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం ఉచితంగా అందజేస్తామని, ఎటువంటి ఫీజులు వసూలు చేయబోమని డైరెక్టర్ అనిల్ కుమార్ స్పష్టం చేశారు. అనుభవజ్ఞులైన ట్రైనర్లు ప్రాక్టికల్ పద్ధతిలో శిక్షణ అందిస్తారని తెలిపారు. సర్టిఫికెట్‌తో బ్యాంకు రుణాలకు మార్గం శిక్షణ పూర్తిచేసిన వారికి అధికారిక సర్టిఫికెట్ అందజేస్తామని, ఆ సర్టిఫికెట్ ఆధారంగా బ్యాంకుల నుంచి రుణాలు పొందేందుకు మార్గం సుగమమవుతుందని వివరించారు. స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించి ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించవచ్చని చెప్పారు. అందుబాటులో ఉన్న కోర్సులు

పుట్టగొడుగుల పెంపకం - 10 రోజులు
కొవ్వొత్తులు &అగర్బత్తుల తయారీ - 13 రోజులు
సీసీ కెమెరా టెక్నీషియన్ - 13 రోజులు
ఇమిటేషన్ జ్యువెలరీ తయారీ - 13 రోజులు
జ్యూట్ బ్యాగుల తయారీ - 14 రోజులు
తేనెటీగల పెంపకం - 20 రోజులు
మగ్గం వర్క్ - 30 రోజులు
ఫోటోగ్రఫీ & వీడియోగ్రఫీ - 30 రోజులు
ఎయిర్ కండిషనింగ్ ( ఏసి ) టెక్నీషియన్ - 30 రోజులు
టైలరింగ్ - 30 రోజులు

దరఖాస్తులకు ఆహ్వానం ఆసక్తి గల అభ్యర్థులు వనపర్తి జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల ఎదురుగా ఉన్న ఆర్‌సెటి కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9885940945, 8522088978 నంబర్లను సంప్రదించాలని తెలిపారు. గ్రామీణ నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా స్థిరపడాలని డైరెక్టర్ అనిల్ కుమార్ పిలుపునిచ్చారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502036. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502036,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999